అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 31 మార్చి 2023

ట్రాక్టర్‌పై నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బద్దుల లింగస్వామి (27) తన వ్యవసాయ బావి వద్ద నుండి వస్తూ లిఫ్ట్ అడిగి ట్రాక్టర్ ఎక్కాడు. ట్రాక్టర్ డ్రైవర్ కుమార్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడపడంతో లింగస్వామి క్రింద పడ్డాడు. చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించగా వైద్యులు మృతి చెందాడని నిర్ధారణ తెలిపారు. మృతుని భార్య బద్దుల సుమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు పేర్కొన్నారు.

కొనసాగుతున్న భూనిర్వాసితుల ఆందోళన

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్



బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్పనాయక్ తండ గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళన గురువారం 15వ రోజు కొనసాగింది. ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, ఇండ్లు, భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కమనీయం...
శ్రీ సీతారాముల కల్యాణం

- కలకళలాడిన దేవాలయాలు, మండపాలు
- మానవ సమాజంలో మంచిని గ్రహించాలన్నదే రామాయణ పరామర్థం
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన మంత్రి జగదీశ్‌రెడ్డి, సునీత దంపతులు

శ్రీరామన నవమి సందర్భంగా గురువారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం కనులవిందుగా కమనీయంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొని పూజలు చేశారు.


నవతెలంగాణ-సూర్యాపేట

మానవ సమాజంలో మంచిని గ్రహించాలి అన్నదే రామాయణ పరమార్థం అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరంతో పాటు అలంకార్ సెంటర్, విద్యానగర్, చర్చి కాంపౌండ్, శ్రీ రాం నగర్, బాలాజీ నగర్ లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల వద్ద నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తన సతీమణి గుంటకండ్ల సునీతతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ వందలు,వేలు ,లక్షల సంవత్సరాలనుండి శ్రీరామనవమి వేడుకలు జరుపుకోవడం అంటే మంచి అనే సందేశం ఎప్పటికప్పుడు ఆయా సమాజాలకు చెర వేయడమేనని ఆయన చెప్పారు. హైందవ ధర్మ విలువల ప్రామాణికతకు పెద్ద పీట వేసే హిందువుల పండుగ ఏదన్నా ఉందంటే అది శ్రీరామనవమినే నని ఆయన చెప్పుకొచ్చారు. సొంత రాష్ట్రంలో నిత్యకల్యాణం పచ్చ తోరణాలతో తెలంగాణ ప్రాంతమంతా విరాజిల్లుతుందని అన్నారు. సీతారామచంద్రమూర్తి చల్లని దీవెనలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధిని సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు. సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణలో ఊరూరా జరుపుకుంటున్న శ్రీరామ నవమి వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సీతారాముల దీవెనలు పొందాలనన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ,మాజీ మార్కెట్ చైర్మెన్ ఉప్పల లలితా ఆనంద్, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు...
పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా వ్యాప్తంగా 107 కేంద్రాలు
- హాజరుకానున్న 88,453 మంది విద్యార్థులు

నవతెలంగాణ-నల్లగొండ



జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 3 నుండి 13 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. అందుకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 88,453 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష రాసే వారిలో బాలురు 46 వేల 847, బాలికలు 41,606 మంది ఉన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా అధికారులు ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయించనున్నారు. పరీక్షలు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయి. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించనున్నాయి. ఒక్కో బృందంలో రెవెన్యూ డిపార్టమెంట్‌తోపాటు, ఎంఈఓ, సూపరింటెండెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉంటారు.

సిబ్బంది, విద్యార్థులు పాటించాల్సిన నియమాలు

పరీక్ష సిబ్బంది తప్పనిసరిగా ఫొటో ఐడీకార్డును ధరించాలి. విద్యార్థులు హాల్‌టికెట్‌ను తీసుకుని పరీక్షకు హాజరుకావాలి. జవాబు పత్రంలోని ప్రతి పేజీపై హాల్‌టికెట్ నెంబర్ తప్పనిసరిగా రాయాలి. విద్యార్థులు, సిబ్బంది సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి తీసుకురాకూడదు. పరీక్ష సమయం పూర్తయ్యే వరకు విద్యార్థులు, సిబ్బంది పరీక్షా కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు.

పరీక్షలకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు...
బొల్లారం బిక్షపతి (డీఈఓ)



పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు తీసుకుంది. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నపత్రాలు తెరిచేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈసారి పరీక్షలను ఆరు పేపర్లకు కుదించారు. అన్ని మండలాల్లో ఎంఈవోల ఫోన్ నెంబర్లను, హెల్ప్‌లైన్ నెంబర్లుగా ఏర్పాటు చేశారు. జిల్లాస్థాయిలో డీఈవో నెంబర్ 9849909123 సమాచారం అందజేయవచ్చు. అదేవిధంగా పరీక్షల సహాయ కమిషనర్ ఫోన్ నెంబర్ 7989819053ను కూడా అందుబాటులో ఉంచాం. జిల్లా వ్యాప్తంగా 107 పరీక్ష కేంద్రాల్లో 107 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 107మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1600 మంది ఇన్విజిలేటర్లు, 6ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశాం.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల



వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. దామరచర్ల మార్కెట్ సబ్ యార్డ్ ఆవరణలో అమ్మకానికి వచ్చిన ధాన్యాన్ని గురువారం ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ఆరుగాలం శ్రమటోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు ఎంతో మంది రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చినట్లు చెప్పారు. 15 వేల బస్తాలు వరి ధాన్యాన్ని ఆరబోసుకొని 15 రోజుల నుండి పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. ఐనా ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించక పోవడం దారుణమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కూడా కల్పించపోవడంతో తాము తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు రంగారెడ్డికి మొర పెట్టుకున్నారు. త్రాగునీరు వసతి లేకపోవడంతో దాహార్తితో నానా అవస్థలు పడుతున్నట్లు చెప్పారు. విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ధాన్యం కుప్పల వద్ద రాత్రి పడుకోవడానికి భయంగా ఉన్నట్లు చెప్పారు. ధాన్యం కుప్పలపై కప్పుకునేందుకు కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా లేవని తెలిపారు. ఏమాత్రం వర్షం కురిసినా ధాన్యం తడిసిపోతుందని చెప్పారు. కొంచెం మబ్బులు పట్టినా భయాందోళనకు గురికావాల్సి వస్తున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే అధికారులు ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఈ సందర్భంగా రంగారెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం సహకార సంఘాలు, ఐకేపీ వారితో సంప్రదించి వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు పట్టాలు పంపిణీ చేయడంతో పాటు, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి విఎంరోద్ నాయక్, సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, గోపి, రవి, విజయ్, శ్రీహరి, పిచ్చయ్య, బాలు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనర్హులపై ఫిర్యాదు చేస్తే వారిని తొలగిస్తాం

నవతెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎంపిక చేసిన వారిలో ఎవరైనా అనర్హులు ఉంటే వారిపై సరైన ఆధారాలుతో ఫిర్యాదు చేస్తే నిబంధనల ప్రకారం వారిని తొలగిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 4315 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 1950 మందిని అర్హులుగా గుర్తించినట్టు తెలిపారు. అర్హులకు ఈనెల 29వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో, మున్సిపల్ చైర్మెన్ , కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు , రాజకీయ పార్టీల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ఎంపికలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. లక్కీ డ్రా లో మొదటగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, పి హెచ్ సి కేటగిరీలకు లక్కీ డ్రా ద్వారా ఇండ్లను కేటాయించిన అనంతరం బీసీ , జనరల్ కేటగిరీలో మొత్తం కలిపి 417 మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్టు పేర్కొన్నారు. ఈ లబ్దిదారులలో ఎవరైనా అనర్హులు ఉంటే వారిపై సరైన ఆధారాలు ఉంటే తొలగిస్తామని పేర్కొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు ఎర్రజెండా నీడలోనే...



నవతెలంగాణ-వేములపల్లి

ప్రాణం ఉన్నంతవరకు ఎర్ర జెండా నీడలో ఉంటానని గురువారం విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ అంకెపాక సైదులు అన్నారు. బీఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అనాలోచితంగా చేరినట్లు ఆయన తెలిపారు. తన పొరపాటును గ్రహించి మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో తిరిగి మాతృ సంస్థలోనే కొనసాగుతానని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి కమ్యునిస్టు పార్టీలో వివిధ స్థాయిల్లో పార్టీ పదవుల్లో పనిచేశానన్నారు. పార్టీ తరపున ఎంపీటీసీగా కూడా ప్రజలు తనకు అవకాశం కల్పించారని, ఇవన్నీ నెమరు వేసుకున్న సందర్భంలో తిరిగి కమ్యునిస్టు పార్టీలోనే ప్రాణం ఉన్నంత వరకు కొనసాగుతానన్నారు. అనంతరం జూలకంటి రంగారెడ్డి కండువా కప్పి తిరిగి సీపీఐ(ఎం)లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, కోడిరెక్క వెంకన్న, రెమడాల భిక్షం, శాఖ కార్యదర్శి జేరిపోతుల భిక్షం, అంకెపాక భూపాల్, దూదిమెట్ల చిన్నవెంకటయ్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి 3లక్షలు వెంటనే విడుదల చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



సొంత స్థలాలు ఉండి ఇల్లు లేని పేదలందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న రూ.3 లక్షలు వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశం పసునాది రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల పైగా అధికారంలో ఉండి ఇల్లు లేని పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామని ఇంటి స్థలాలు ఉంటే నిర్మాణానికి రూ.3లక్షలు ఇస్తామని చెప్పి మండలంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని ,నిర్మాణానికి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. రెక్కాడితే డొక్కనిండని పేదలు నిరుపేదలు ఇల్లు కట్టుకోలేని స్థితిలో ఒకే ఇంట్లో ఇద్దరు ముగ్గురు కాపురాలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. మండలంలో ఇల్లు లేని పేదలను, అర్హత కలిగి పెన్షన్ రాని వారిని నేటికీ రేషన్ కార్డు లేని పేదలను సమీకరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కళ్లెం లక్ష్మీనర్సయ్య, సహాయ కార్యదర్శిగా పసనాది రామచందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వద్దె మల్లయ్య, పసునాది నాగరాజు, గాదం సత్తయ్య, పసునాది చంద్రయ్య, పల్లపు ఉపెందర్, పసునాది స్వామి, గంటపాక కుమార్, గంటపాక దెవెందర్ పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌కు ప్రభుత్వ విప్ సునీత పరామర్శ

నవతెలంగాణ- ఆలేరుటౌన్



పీర్జాధిగుడ శ్రీకర్ హాస్పిటల్లో ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మోటకొండూరు జెడ్పిటిసి పల్లా వెంకటరెడ్డి తో కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి శంకరయ్య తనయుడు శివకుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్, సంతోష్, గణేశ్ పాల్గొన్నారు..

ఘనంగా వీడ్కోలు కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని అభ్యాస హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు గురువారం ఘనంగా వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. స్థానిక బృందావన్ గార్డెన్‌లో వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి సబ్జెక్టులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కొన్ని సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అభ్యాస్ స్కూల్స్ చైర్మెన్ వంగాల నిరంజన్‌రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలత, హెచ్ఎం పాండురంగ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ -రాజాపేట



మండలంలోని నర్సాపూర్ , గ్రామంలో ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి , నర్సాపూర్ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, వార్డు సభ్యులు మల్లేశం, నిర్మల ,పద్మ సుధాకర్ రెడ్డి, రామిడి మోహన్ రెడ్డి ,నాగిర్తి జనార్దన్ రెడ్డి ,బొంగోని ఉప్పలయ్య , బొంగుని నరసింహులు, నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేలిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం



మండలంలోని వెంకంబావి తండాలో గురువారం ఇండ్ల పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదవశాత్తు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు లేచాయి. విద్యుత్తు ఓవర్ లోడ్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్ పేలి ఉంటుందని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి పోగలు వస్తున్నట్లు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోకపోవడం వల్లే పేలిపోయినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. పక్కనున్న ఇంటిపై ఆయిల్ చిల్లి పడినప్పటికీ ప్రమాదం నుంచి బయటపడినట్టు తెలిసింది.



యుద్ధ ప్రాతిపదికన భగీరథ పైప్‌లైన్‌కు మరమ్మతులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవ తెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఈనెల 28న మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజ్ అయి త్రాగునీరు వృధాగా పోవడంతో ఈనెల 29న నవతెలంగాణ లో మిషన్ భగీరథ మంచినీరు నేలపాలు అనే శీర్షికన కథనం ప్రచురించింది. స్పందించిన ఆ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన బుధవారం మరమ్మతు పనులు నిర్వహించారు. పైప్లైన్ లీకేజ్ అయిన ఈ ప్రాంతంలో కొమ్మాయిగూడెం గ్రామానికి మంచినీటి సరఫరాకు టి ఏర్పాటు చేశామని పైప్ లైన్ లో నీరు ప్రెషర్ గా వస్తున్న సందర్భంలో ఇక్కడ ఒత్తిడి పెరిగి తట్టుకోలేక ఒక్కొక్క మారు పైపులు పగిలిపోవడం, లీక్ అవ్వడము జరుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు.

ప్రజాసంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున గురువారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్,11న మహాత్మ జ్యోతిబాపూలే, 14న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయిలో దళిత, గిరిజన సామాజిక ప్రజాసంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి గతంలో సలహాలు, సూచనలు తీసుకునేవారని పేర్కొన్నారు. మరో నాలుగు రోజులలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉండగా కనీసం సమావేశం ఏర్పాటు చేయలేదని తెలిపారు. నల్లగొండ పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా బాబు జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలు తొలగించారని, నిర్మాణం పనులు నత్త నడకన జరుగుతున్నాయని జగ్జీవన్ రామ్ విగ్రహ నిర్మాణ ఏర్పాటు పనులు పూర్తి అయినప్పటికీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ పనులు ఇంకా పూర్తి కాలేదని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులు పై దాడులు, అట్రాసిటీ కేసులు, దళితుల భూములు ఆక్రమించుకొని అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేస్తున్న సంఘటనలు అనేక ఉన్నాయని పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారే తప్ప వారికి న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి తదితర విషయాలపై సంఘాల నాయకుల సలహాలను, అభిప్రాయాలను తీసుకోవాలని దళిత, గిరిజనులకు న్యాయం జరిగే విధంగా చూడాలని పేర్కొన్నారు.



వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని రేవల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ హర్షిత గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం రథోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రథాన్ని కూడా వీధులలో లాగుతూ భక్తితో మొక్కులు తీర్చుకున్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన రువ్వ గోపి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. అతని కుటుంబం చాలా నిరుపేద స్థితిలో ఉన్నందున అతని భార్య నందినికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల చిన్న రామయ్య స్పందించి కుటుంబానికి పదివేల నూట పదహారు రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూరాకుల గోపీనాథ్, పోలు నాగర్జున, బుద్ధి ఆనంద్, చిట్టి పల్లి చందర్రావు, పురం మారయ్య మండల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

- జిల్లావ్యాప్తంగా కన్నుల పండువగా సీతారాముల కల్యాణం
- ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్తజనం


నల్లగొండ

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లావ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను గురువారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ప్రధాన ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రాష్ట్రంలోనే రెండో భద్రాదిగా పేరుగాంచిన రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేద మంత్రోచ్చరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. అంతకుముందు నల్లగొండ ఎమ్మెల్యే దంపతులు తన స్వగృహం నుండి స్వామివారికి తలంబ్రాలను బ్యాండ్ మేళాలతో గుడిలోకి తీసుకొచ్చారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్‌కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయ ఆవరణలోకి తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి దంపతులు, ఎస్పీ కే.అపూర్వరావ్ పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించారు. అనంతరం దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, దేవాలయ చైర్మెన్ చకిలం వేణుగోపాలచారి, దేవాలయ ఈవో, పాలక మండలి సభ్యులు ఉన్నారు.

ఏర్పాట్లు చేయడంలో పాలకవర్గం విఫలం

ఎండలోనే నిల్చోని కళ్యాణాన్ని తిలకించిన భక్తులు

రాష్ట్రంలోని రెండవ భద్రాదిగా పేరుగాంచిన రామగిరి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కళ్యాణ మహెూత్సవానికి జిల్లా కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాల నుండి కళ్యాణం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఇందుకుగాను పాలకవర్గం గతంలో దేవాలయ ఆవరణ మొత్తం తడకల పందిరి వేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం పాలకవర్గం భక్తులకు


నల్లగొండ

సౌకర్యం ఏర్పాటు చేయడంలో విఫలమైంది. కళ్యాణం వేళలో తడకల పందిరి వేయకుండా అక్కడక్కడ పలుచటి బట్ట తో టెంటు వేశారు. భక్తులు కూర్చోవడానికి సరిపడా కుర్చీలు లేకపోవడంతో ఎండలోనే నిల్చుని కళ్యాణాన్ని తిలకించారు.

శ్రీరామనవమి ఉత్సవాల్లో ప్రోటోకాల్ రగడ..

నల్లగొండ రామాలయంలో గురువారం నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల్లో ప్రొటోకాల్ అంశం వివాదంగా మారింది. ఆలయ చైర్మెన్, ఈవో ఆహ్వానితుల విషయంలో ప్రొటోకాల్ పాటించలేదని తెలిసింది. స్థానికంగా ఉండే శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫొటో లేకుండానే ఆహ్వాన పత్రికను ముద్రించడం, ఫ్లెక్సీల్లోనూ ఆయన ఫొటో పెట్టకపోవడం వివాదానికి కారణమైంది. ఆహ్వాన పత్రికలో తన ఫొటో లేకపోవడంతో గుత్తా అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

దేవాలయంలో భారీ బందోబస్తు

శ్రీరామనవమి పురస్కరించుకొని రామగిరి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో డీఎస్పీ నర్సింహారెడ్డి పర్యవేక్షణలో టూ టౌన్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

తిరుమలగిరిసాగర్ : తిరుమలగిరి మండలం కేంద్రంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొల్పారని పేర్కొన్నారు. అనంతరం శ్రీనివాస్ ఫంక్షన్ హాల్లో వీరాభిమన్యు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ నాగేండ్ల వెంకటరెడ్డి,


దేవరకొండ

మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, మాజీ ఎంపీపీ చవ్వ బ్రహ్మానంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్, మండల ఉపాధ్యక్షలు చవ్వ నాసర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనుములఏడుకొండలు, పాక్స్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు అంజిరెడ్డి,సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, పగడాల సైదులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇరిగి గోపి, వివిధ హెూదాలో వున్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చిట్యాలటౌన్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గంలో సీతారామ కళ్యాణ మహెూత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని దేవాలయాల ముందు సీతారామ కళ్యాణ వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని కోదండ రామాలయంలో సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహెూత్సవానికి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాత రామాలయంలో కూడా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా డీఎస్పీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, గాజుల ఆంజనేయులు, టీవీ యాన్ రెడ్డి, దేవేందర్ నాయక్ ,పున్న వెంకటేశ్వర్లు, పొన్నబోయిన సైదులు, జయప్రకాష్ నారాయణ ,నీల రవి ,ఇలియాస్, విజయ్ ,వనం జగదీశ్వర్, బొడ్డుపల్లి కృష్ణ ,కళ్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలోని వివిధ ఆలయాలలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సాయిబాబా, వెంకటేశ్వర దేవాలయం, రామాలయం, పద్మశాలి భవన్, ఆంజనేయ స్వామి, శివాంజనేయ స్వామి


తిరుమలగిరిసాగర్

దేవాలయాలలో జరిగిన కళ్యాణ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు రామాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి నకిరేకల్ తోపాటు మండలంలోని నోముల గ్రామంలో జరిగిన కల్యాణోత్సవం, కట్టంగూర్, మండలంలోని ఐటి పాముల


నకిరేకల్

గ్రామంలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీ నాయకులు, భక్తులు


చిట్యాల

పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణములోని శివాలయంలో సీతారాముల కళ్యాణాన్ని కన్నల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా అండకానికి తీసుకువచ్చారు. చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి రజిత కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మెన్ రంగా వెంకన్న ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పచ్చకాతత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, ఆలయకమిటీ చైర్మెన్ రంగా వెంకన్న, స్థానిక కౌన్సిలర్ గోధుమ గడ్డ పద్మ జలంధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, పందిరి గీతా రమేష్, సిలివేరు మౌనిక శేఖర్, రేముడాల లింగస్వామి, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, జిట్ట బొందయ్య, దాసరి నరసింహ, గంట్లా శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ డాక్టర్ మందుగుల విజయ్ కుమార్- చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ అలివేలు డాక్టర్ అలివేలు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. వారు శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం వారు కల్యాణ వేదికపై కూర్చొని శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రి రమేష్, మర్రి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి వలసలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారితో బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 100 మంది పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సర్కారు చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్, నరసింహ, రేటినేని ముత్యపు రావు, తోటకూరి పరమేష్, యాదగిరి, కన్నయ్య, రహీం, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్



జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు మొదలు పెట్టారని, అన్ని గ్రామ పంచాయతీలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు సిలువేరు జానయ్య, కోశాధికారి బిరెడ్డి సత్తిరెడ్డి, నాయకులు ముసుకు అనంతరెడ్డి, కల్లూరి అయోధ్య, పజ్జూరు ఉపేంద్ర, బూరుగు సత్తయ్య, దేవరకొండ జానీ, వెంకటేశం పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-నాంపల్లి



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లింలకు నాంపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ మండల నాయకుడు గాదేపాక వేలాద్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విందు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే.చాంద్ పాషా, గాదెపాక సైదులు, యువ నాయకులు గాదెపాక నవీన్, గాదే పాక రవి, గాదేపాక ప్రవీణ్ , ముస్లిం పెద్దలు మౌలి సాబ్, ఎండీ. షర్ఫుద్దీన్, ఎస్‌కే. హుస్సేన్, హమీద్, ఎండీ. జబ్బార్ మియ, టిప్పు సుల్తాన్, ఎస్‌కే.బాబా, ఎండీ. షాకీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండల కేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర స్థాయిల పురుషుల ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఈ పోటీల్లో తొమ్మిది టీమ్‌లు పాల్గొన్నాయి. మొదటి విజేతగా యూనియన్ బ్యాంకు జట్టు నిలిచి రూ.50వేలు, రెండో విజేతగా ప్రకాశం జట్టు నిలిచి రూ.45వేలు, మూడో విజేతగా సాయిహాస్టల్ హైదరాబాద్ జట్టు నిలిచి రూ.40వేలు, నాలుగో విజేతగా సూర్యాపేట జట్టు నిలిచి రూ.35వేలు, 5వ విజేతగా బాపట్ల నిలిచి రూ.30వేల ఆరో విజేతగా జ్యోతి క్లబ్ రంగారెడ్డి జట్టు నిలిచి రూ.25వేలు, ఏడో విజేతగా ఖమ్మంజట్టు నిలిచి 20వేలు, ఎనిమిదో విజేతగా హనుమ కొండ జట్టు నిలిచి రూ.15వేలు, తొమ్మిదో విజేతగా వైఆర్సీ తిరుమలగిరి జట్టు రూ.10 వేలు నగదును గెలుపొందాయి. విజేతలకు నగదు బహుమతులు సీల్డ్‌లను ఎమ్మెల్యే నోముల భగత్, సీఐ శంకర్‌రెడ్డి, దాతలు అందజేశారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడ ఆర్గనైజర్ ఆవుల నాసర్‌రెడ్డి మాట్లాడుతూ ఇండియా కబడ్డీ కోచ్ జగ్ మోహన్, తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగదీశ్వర్‌యాదవ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎం.రవికుమార, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ కన్వీనర్ జే.చంద్రమోహన్‌గౌడ్‌తో తోపాటు దాతల సహకారంతోనే తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్ర స్థాయిల పురుషుల ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహించుకో గలిగామని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

అన్నదానంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



శ్రీరామ నవమిని పురస్కరించుకుని మిర్యాలగూడ పట్టణంలోని పలు దేవాలయాల్లో జరిగిన శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని పేదలకు చేసిన అన్నదానంలో మాజీ జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ యువ నాయకులు ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో దేవాలయాలు కితకిటలాడాయి.

యువజన కాంగ్రెస్ శ్రేణులు సైనికులుగా పనిచేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువజన కాంగ్రెస్ శ్రేణులు సైనికులుగా పనిచేయాలని జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరు ధనలక్ష్మి బాలనారాయణగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో కట్ట కొమ్ము తండా, కొండ భీమనపల్లి గ్రామంలో యూత్ జోడో బూత్ జోడు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామస్థాయి నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీని ప్రతిష్ట పరచాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ నుండి ఐదుగురు చురుకైన యువకులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుర్ర రామ్ సింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జ్యోతి పాండు నాయక్, స్థానిక సర్పంచి నేనా వత్ శివయ్య, ఉపసర్పంచ్ మోతిలాల్, ఎరుకల అశోక్ గౌడ్, నాగేష్, సాగర్‌నాయక్, అంజి, వెంకటేష్ యాదవ్, పల్స అంజి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-కేతపల్లి



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రాష్ట్రంలోని దేవాలయాల్లో సకల సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం బండపాలెం గ్రామంలో శ్రీ సీత రామ చంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 20 లక్షలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వచ్చే సంవత్సరం శ్రీ రామనవమి వరకు కల్యాణ మండపం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బొప్పని స్వర్ణలత గ్రామ సర్పంచి వంగూరు జయమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లింగస్వామికి నివాళులర్పించి మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త బత్తుల లింగస్వామి ట్రాక్టర్ ప్రమాదంలో మరణించడంతో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దహన సంస్కారాలకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం కార్యకర్త పాడమోసి చివరిదాకా నడిచాడు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాటం వెంకటేశం, ఏదులపురి కృష్ణ, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, చినకాపర్తి ఉప సర్పంచ్ ఆవుల రమేష్, ఆవల సుందర్, మాజీ సర్పంచ్ సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరుగుకు చెక్ పడదా..?

- అమలుకు నోచుకోని బయోమెట్రిక్ విధానం

నవతెలంగాణ-నల్లగొండ



రేషన్ డీలర్లకు సరఫరా అయ్యే బియ్యం బస్తాల్లో తరుగుకు చెక్ పెట్టాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్టాక్ పాయింట్ గోదాముల్లో బయోమెట్రిక్ విధానం అమలుకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో గత ఫిబ్రవరి నుంచే దీనిని అమలు చేస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రకటించారు. అయితే సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అమలు పర్చలేదు. మార్చి నుంచైన అమలు చేస్తారని డీలర్ల ఆశించగా ఈ నెలలోనూ కార్యరూపం దాల్చలేదు.

అక్రమాల నివారణకు..

నల్లగొండ జిల్లా కేంద్ర గోదాం నుంచి జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు ప్రతి నెలా లారీల ద్వారా బియ్యం బస్తాలు సరఫరా అవుతాయి. ఒక్కొక్క బస్తాలో 50 కిలోల బియ్యం ఉంటుందని స్టాక్ పాయింట్ అధికారులు లెక్కలు కడుతుండగా తమ వరకు వచ్చేసరికి ప్రతి బస్తాలో మూడు నుంచి అయిదు కిలోల మేరకు తరుగు వస్తోందని డీలర్లు వాపోతున్నారు. రేషన్ దుకాణాల తనిఖీల సమయంలోనూ స్టాక్ పాయింట్ నుంచి బియ్యం తక్కువ వస్తున్న విషయాన్ని డీలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తుండటమే కాకుండా వారి సమక్షంలోనే సంచిని తూకం వేయగా 50 కిలోలకు బదులుగా 45 నుంచి 47 కిలోలే ఉంటుంది. పారదర్శకత కోసం ప్రభుత్వం డీలర్లకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు పర్చేందుకు చర్యలు చేపట్టింది. దుకాణాల వద్ద లబ్ధిదారులు వేలిముద్ర వేసినప్పుడు ఈ-పాస్‌కు వేయింగ్ యంత్రాన్ని ఎలా అనుసంధానం చేస్తారో అదే విధంగా స్టాక్ పాయింట్ వద్ద డీలర్ల వేలిముద్రలతో బియ్యం అందజేయాలని నిర్ణయించింది. పాఠశాలలకు మధ్యాహ్న భోజన బియ్యం తక్కువ వస్తున్నాయన్న ఆరోపణలు రావడంతో గతంలో జీహెచ్ఎంల వేలిముద్రలతో ఈ విధానాన్ని అమలు పర్చారు. ఇప్పుడు ఇదే విధానాన్ని డీలర్లకు వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సాంకేతిక సమస్య సాకు..

గత ఫిబ్రవరిలో సాంకేతిక సమస్య సాకుతో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయలేదు. మార్చి నెల నుంచి మొదలు పెడుతామని చెప్పిన అధికారులు ఈ నెలలోనూ ప్రారంభించలేదు. దీంతో డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క బస్తాలో మూడు నుంచి అయిదు కిలోల వరకు తరుగు వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రభుత్వం కమీషన్ ఇచ్చేదే తక్కువని.. పైగా తరుగు వల్ల నష్టపోతున్నామని డీలర్లు అంటున్నారు. ఏప్రిల్ నుంచైన బయోమెట్రిక్ విధానాన్ని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీలు 844 ఉండగా అందులో రేషన్ దుకాణాలు 991, రేషన్ కార్డులు సంఖ్య 45,339 ఉంది. నెలకు బియ్యం పంపిణీ (మెట్రిక్ టన్నుల్లో) 4470,965 వరకు జరుగుతుంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..

వెంకటేశ్వర్లు (జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి)

ఫిబ్రవరి, మార్చి నెలల్లో సాంకేతిక సమస్యల మూలంగానే స్టాక్ పాయింట్ల నుంచి బయోమెట్రిక్ విధానంలో బియ్యం పంపిణీ జరుగలేదు. ఈ విషయాన్నిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఏప్రిల్ నెలలో ఎలా సరఫరా చేయాలన్న విషయంపై నుంచి ఇంకా ఆదేశాలు రాలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

మాదకద్రవ్యాల నుండి దేశాన్ని కాపాడాలి

- గవర్నర్ బండారు దత్తాత్రేయ

నవతెలంగాణ-కేతపల్లి



దేశంలో యువతను పట్టి పీడిస్తున్న మాదకద్రవ్యాల నుండి యువతను, దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గురువారం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల వారి కళ్యాణానికి ముఖ్యఅతిథిగా హాజరై తిరిగి హైదరాబాదు వెళుతూ కేతపల్లిలో బీజేపీ జిల్లా నాయకురాలు అయితగోనిత నివాసంలో కాసేపు ఆగి పరామర్శించారు.. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ దేశంలో మాదకద్రవ్యాలు, మద్యము ప్రజలను పట్టిపీడిస్తూ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు మాదకద్రవ్యాలను నిషేధించి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, నాయకులు చెరుకు రోశయ్య, తాడోజి నరసింహచారి, విజయలక్ష్మి, శ్రీనివాస్‌రెడ్డి, వర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

నవతెలంగాణ-చిలుకూరు

ప్రజలందరికీ దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని బలేబోయిన రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద తన తండ్రి బాల బోయిన గురవయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ చలివేంద్రాన్ని మండల కేంద్రంలోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డు కాశయ్య, కొండా శ్రీరాములు, పిల్లుట్ల కృష్ణయ్య, కొండ రాంబాబు, బెల్లంకొండ కనకయ్య, గండెల పుల్లయ్య, మాదారపు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

దాసు ఆశయ సాధన కోసం కృషి చేయాలి

నవతెలంగాణ- తిరుమలగిరి

మండల కేంద్రంలో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు పోరెల్ల దాసు 5వ వర్ధంతిని గురువారం సీపీఐ(ఎం) , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ,నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోత్తగట్టు మల్లయ్య, ఆ పార్టీనాయకులు కడెం లింగయ్య మాట్లాడుతూ దాసు నాటి నైజాం కు వ్యతిరేకంగా దొరల భూస్వాములకు వ్యతిరేకంగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో పేద ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా తమ భుజస్కందాలపై మోస్తూ వీరోచితమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర పోరెల్ల దాసుకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జంబు ద్వీప జన సమితి నాయకులు యాదగిరి, బిసి సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు ప్రభు, విద్యార్థి ఉద్యమ నాయకుడు కందుకూరి ప్రవీణు, జయచందర్, కృష్ణ నాయక్, పోరెల్ల దాసు కుటుంబ సభ్యులు లక్ష్మయ్య, పోరెల్ల విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



• ఆలయానికి రూ.50వేల విరాళం ప్రకటించిన సుధాకర్ పీవీసీ ఎండి మీలామహదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని శాంతి నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో గురువారం శ్రీ సీత రాముల వారి కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ పీవీసీఎండి మీలా మహదేవ్ గుడి కలర్స్ నిమిత్తం రూ. 50వేలు విరాళం గా ప్రకటించారు. సీతారాముల కళ్యాణాన్ని ఆలయ కమిటీ సభ్యులు కొత్త రామనర్సయ్య -అండాళ్ళు ,కొత్త పవన్ నాగభార్గవి ,బిక్కుమళ్ల రాఘవేందర్ అనిత,దంపతులు కుటుంబ సభ్యులు గా వ్యవహరించి కళ్యాణాన్ని కి పట్టు వస్త్రాలు , ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుడి పూజారులు ఉపేందర్ ,వెంకన్న ,భక్తులు ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ ,బైరు నాగరాజు ,మేడి నాగరాజు ,పాండురంగా చారి ,బిక్కుమళ్ల పుష్పవతి, భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కాల్యాణోత్సవంలో.. మాజీమంత్రి దామోదర్ రెడ్డి

పట్టణంలోని శ్రీరాం నగర్ లోని బ్రాహ్మణ కళ్యాణ మంటపం లో బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర రావు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సూర్యాపేట నియోజకవర్గ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని భక్తులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ ప్రముఖులు డాక్టర్ రామయ్య, ఆకునూరు పాండురంగారావు, టేకులపల్లి శ్రీనివాస రావు, కట్టెకోల పూర్ణచందర్ రావు, బంధకవి కృష్ణ మోహన్, ఆదుర్తి రమేష్, అక్కిరాజు దుర్గా ప్రసాద్, తడకమళ్ళ కృపాకర్ రావు, కట్టెకోల శ్రీమన్నారాయణ, కోటంరాజు వేంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి:సీతారామచంద్రస్వామి కృపతో తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వమే రావాలని కోరుకున్నట్లు సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దీపిక యుగంధర్ రావు తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో నూతన కల్యాణ మండపంలో సీతారాముల కల్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కళ్యాణ మండపానికి 12 లక్షల నిధులు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కే దక్కిందని కొనియాడారు. ఆలయ అర్చకులు రామాచార్యులు మాట్లాడుతూ ఆలయ చైర్మెన్ ముత్యాల వెంకన్న అడగగానే స్థానిక ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఅర్చకులు శేషు శర్మ,ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్,గోపగాని శ్రీను,ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, కాసం మల్లయ్య, ఓరుగంటి దీప్తి శ్రీనివాస్,బండారు వీణ వినయ్ కుమార్, తల్లాడ కేదారి, తల్లాడ సూర్యకళ, పోలవరపు సరస్వతి,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గాజుల లక్ష్మణ్- కీర్తి దంపతుల (హియా ఇన్ఫ్రా డెవలపర్స్) ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహాదానముని అన్నారు.అన్నదానం చేసిన దంపతుల దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సన్మానించారు.

మద్దిరాల : మండలంలోని రెడ్డిగూడెం లో శ్రీ సీతారామ ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణాన్ని మారేల్లి రవి దంపతులు (సీత),ఆరునూర్ల వెంకన్న దంపతులు (రాముడు)(కుక్కడం) నిర్వహించారు. అనంతరం గ్రామ దేవాదాయ కమిటీ భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందిచారు. సాయంత్రం భక్తుల దర్శనార్థం గ్రామ వీదులగుండా శ్రీ సీతారాముల స్వామి వారిని ఊరేగింపు గా డప్పు వాయిద్యాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బరపటి ఉపేందర్,ఎంపిటిసి శ్రీలత శ్రవణ్ కుమార్,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్ రావు, దేవాలయం కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రేటినేని వెంకటయ్య,తాందారీ ప్రతాప్ గౌడ్,కమిటీ సభ్యులు దుగ్యాల కిషన్ రావు, బెడద వెంకన్న,మారెళ్లి యాకయ్య, దగ్గుల రమేష్,జక్కుల శ్రవణ్, గ్రామ పెద్దలు నల్లాని సోమేశ్వర రావు, చాపల వెంకన్న, దగుల వెంకన్న మల్లయ్య,యాకయ్యా సందీప్,



రేటినేని జెన్నయ్య, పెద్ది శ్రీనివాస్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం సీతారామచంద్ర నవరోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య, దీన్ దయాల్ ,మూల వెంకటరెడ్డి కొండ సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు నరేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా 17 గ్రామాలలో శ్రీరామ నవమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని రామాలయ ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు .సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం అన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



మోతే : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం వేద పండితుల నడుము కమనీయంగా నిర్వహించారు. .ఈ వేడుకల్లో కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి ,బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్ రెడ్డి ,జెడ్పిటిసి పందిళ్ళపల్లి పుల్లారావు ,విద్యుత్తు డి ఈ నిమ్మ వెంకట కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, సర్పంచులు తండు యాదమ్మ మల్సూరు ,గుండాల గంగులు మామిడి స్వాతి, ఎంపీటీసీ మద్ది మధు పాల్గొన్నారు



కోదాదరూరల్: పట్టణ పరిధిలో రెండో భద్రాద్రిగా పేరొందిన తమ్మర గ్రామంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోలు కార్యక్రమాన్ని గురువారం కన్నుల పండువగా నిర్వహించరు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా వేద పండితులు ఆలయ ప్రాంగణంలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన కళ్యాణ మండపంలో ఉంచి స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కనగాల శ్రీధర్, కోదాటి కృష్ణయ్య, కమతం వెంకటయ్య, కోదాటి వెంకటేశ్వర్లు, నిడికొండ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ :మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని గురువారం ఆయా పురోహితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణం చూపరులకు కనువిందు చేయగా, భక్తుల రాకతో ఆలయాలు కిక్కిరిశాయి. కాగా ఆయా గ్రామాల్లోని రామాలయాల వద్ద భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మొదటగా సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆలయాల వద్దకు తరలించి పురోహితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, భాస్కరశర్మ, చంద్రయ్య, రామయ్య మురళీశర్మలతో పాటు మరికొందరు పురోహితులు ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల ఉత్సవ విగ్రహాలకు మొదటగా పట్టువస్త్రాలను అలంకరింపచేసి, భాజాభజంత్రీల నడుమ ప్రత్యేక భజనలతో, మహిళ కోలాటాలతో పీటలపై కూర్చున్న పుణ్యదంపతుల చేత ఈ కల్యాణాన్ని పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం-స్వరూప, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య దంపతులు ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ :పట్టణంలోని రామాలయంలోనూ గోవిందపురంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో, కొత్త బస్టాండ్ సమీపంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొని నవమి వేడుకల్లో పాల్గొన్నారు. గోవిందపురంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమనాథరెడ్డి పాల్గొనగా పట్టణ ప్రజలతో పాటు వివిధ రాజకీయ పక్షాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు దేవస్థానాలు కమిటీ వారు ప్రజలు ఆయా దేవాలయాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వేడుకలు నిర్వహించారు.



నాంపల్లి : గురువారం శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా నాంపల్లి మండలంలో వివిధ గ్రామాలలోని దేవాలయాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పసునూరు గ్రామంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి స్వర్ణలత దంపతులు పాల్గొని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. తిరుమలగిరి గ్రామంలో రామస్వామి గుట్టపై రామాలయంలో, మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో, గట్ల మల్లేపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, పెద్దాపురం గ్రామంలో హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా గ్రామాలలో పెద్ద ఎత్తున పాల్గొని డప్పు చప్పులతో, కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్ని గ్రామాలలో దాతలు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, సర్పంచులు ఏరెడ్ల సంజీవరెడ్డి, పోగుల దివ్య, రాపోతూ దేవేంద్ర సత్యనారాయణ, జెల్లెల్ల యాదమ్మ సైదులు, నాగులవంచ శ్రీలత, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతిరెడ్డి, పూల వెంకటయ్య పల్లె రామలింగం తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి :గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి వేడుకలు గురువారము భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో ఉన్న వివిధ గ్రామాలలోని రామాలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపాల వద్ద శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ వేడుకలలో ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాల వద్ద భక్తులకు అన్నదాన కానకం తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. మండలంలోని బండపాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. స్వామివారిని ఎదుర్కోలు కోలాటం భజనలతో కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల సర్పంచులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : శ్రీరామనవమి సందర్భంగా గురువారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలను వేదమంత్రాలు చదువుతూ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహాలకు నూతన పట్టు వస్త్రాలను బంగారు ఆభరణాలు అలంకరించి ముత్యాల తలంబ్రాలు పోయిస్తూ ఘనంగా కళ్యాణ మహెూత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, చంద్ర ధనంజయ, బుచ్చిరెడ్డి, నీలం లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి : శ్రీరామ నవమి సందర్భంగా గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో జయజయరామా జగదభిరామ నామ స్మరణతో రామాలయాలు మారుమో గాయి. ఆయా గ్రామాల సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రాహ్మోత్తముల మంత్రోచ్చరణల,భక్తుల జయ జయ ద్వానాల నడుమ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. పుర ప్రజలు కళ్యాణ వేడుకలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి,భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామా సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ :నందికొండ మున్సిపాలిటీ కేంద్రం పైలాన్ కాలనీలోని కోదండరామలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా జరిపించారు. ఈ శ్రీ రాముని కళ్యాణం సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ చైర్మెన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి దంపతులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. స్వామి వారి కళ్యాణంలో జెన్కో సీఈ మంగేష్ నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు



• ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఆ ప్రభుత్వం చేస్తున్న అనైతిక విధానాలను, కుట్రలను, మోసాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నల్లగొండ పార్లమెంటు సభ్యుడు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం నుండి రాజీవ్ గాంధీ వచ్చాడన్నారు. ఆ కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు పెట్టి జైలు శిక్ష పడే విధంగా చేసి పార్లమెంట్ నుండి బయటికి పంపించడం కుట్ర పూరితమైన మోసం అని ఆరోపించారు. దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు, ముఖ్యమంత్రులు, నాయకులు కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీపై తీసుకున్న చర్యను ముక్తకంఠంతో ఖండించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు బుద్ధి రావడం లేదన్నారు. రాహుల్ గాంధీ జోడోయాత్రను చూసి ప్రధాని మోడీకి, బీజేపీ ప్రభుత్వానికి భయం పట్టుకుందని తెలిపారు. దానివల్లనే లేనిపోని ఆరోపణలు చేస్తూ రాహుల్ గాంధీ ప్రతిష్టను దిగజార్చడానికి బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి వారి భావ ప్రకటనను తెలియజేసుకునే స్వేచ్ఛ రాజ్యాంగం వారికి కల్పించిందన్నారు. రాజ్యాంగ సూత్రాలకు తూట్లు పొడుస్తూ బీజేపీ ప్రభుత్వం నేడు వ్యవహరిస్తుందన్నారు. అది ముమ్మాటికి రాజ్యాంగ ఉల్లంగానే అని ఆరోపించారు. లలిత్ మోడీ, నీరవ్ మోడీ, ఆదాని వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడినప్పటికీ వారిపై ఎటువంటి విచారణ ప్రభుత్వం చేయడం లేదని, కేవలం పనిగట్టుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపైన పార్లమెంటు సభ్యులపైన ఈడీ, సీబీఐ వంటి దాడులను చేసి భయభ్రాంతులకు గురి చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్, మంజు నాయక్, వంటిపురి శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 గజాల స్థలం కోసం 30 మంది పోలీసులు ఎస్సై వెళ్లాలా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

మఠంపల్లి మండలంలోని యాతవాకిళ్ళ గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ బుడుగు కాశయ్య ఆధీనంలో ఉన్న 30 గజాల స్థలం మీదికి బుధవారం మఠంపల్లి ఎస్సై , ఎమ్మార్వో 30 మంది పోలీసులతో జేసీబీ తీసుకొని వెళ్లాడన్నారు బీజేపీ తీసుకొని వెళ్లడంతో భయభ్రాంతులకు గురైన ఆయన భార్య బూడిగ సుజాతపురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడంతో ఆమెను హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్ తరలించారు. గురువారం ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏరియా ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆమెకు ధైర్యం చెప్పాడు. కలెక్టర్‌కు ఈ విషయమై ఫిర్యాదు చేస్తానన్నాడు. అనంతరం విలేకరులతో మాట్లాడారు మఠంపల్లి ఎస్ఐ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నాడన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి మఠంపల్లి రోడ్డులో ఉన్న 46 ఎకరాలు 100 కోట్ల విలువైన భూమిని ఆక్రమించుకున్నప్పటికీ అవేవీ రెవెన్యూ అధికారులు గానీ పోలీసుల గానే కనపడటం లేదన్నారు. పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు తమ విధులను న్యాయంగా సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏ ఒక రాజకీయ పార్టీకి తోకలాగా వ్యవహరించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ మంజు నాయక్ వంటి పులి శ్రీను బండి వెంకటి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనాలతో బంధం బలపడుతుంది

నవతెలంగాణ -మోతే



బీఆర్ఎస్ చేపట్టిన ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలకు ప్రజలకు నాయకులకు మధ్య బంధం బల పడుతుందని రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ జిల్లా పరిశీలకులు మెట్టు శ్రీనివాస్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు .బుధవారం మండల పరిధిలో సిరికొండ గ్రామంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకుల పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు బి ఆర్ఎస్ వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రజల కష్టనష్టాలు పోయి సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారు గతంలో రైతులకు వ్యవసాయ పెట్టుబడులు లేక దళారుల చేతుల్లో దగపడే వారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం, రైతు బంధు, ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను అందజేసి రుణం తీర్చుకుంటున్నారన్నారు. వృద్ధులకు, అనాథలకు ఒంటరిమహిళలకు, వికలాంగులకు ఆసరా పింఛన్లు ఇస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ ఫలాలు తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు అందుతున్నాయన్నారు. దళితులకు దళిత బంధు పదిలక్షల రూపాయలు అందించి వారి సంక్షోమానికి కృషి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వర్గ పోరుతో సతమతమవుతుందని, బీజేపీ దేశంలో కులమత బేధాలతో ప్రజలను చీల్చుతుందన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు, ప్రాథమిక సహకార పరపతి సంఘం చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్ రెడ్డి ,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పానుగోటి నరసింహారావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, మాజీ జడ్పిటిసి శీలం ఉమా, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి ,సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 31 మార్చి 2023



సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన

నవతెలంగాణ- -వలిగొండ రూరల్



మండలంలోని అక్కంపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్ల నాణ్యతను గురువారం సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నరసింహ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, గుడి అధ్యక్షులు మందడి ఎల్లారెడ్డి, కో ఆప్షన్ నెంబర్ కనక బోయిన నరసింహ, ఎర్ర సాయిలు ఈ కార్యక్రమంలో పా ల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని లోతుకుంటకు గ్రామానికి చెందిన బీఆరెస్ నాయకులు డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో గురువారం చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచకొండ బచ్చయ్య, నూతి రమేష్, నాయకులు గరిసే రవి, పల్లెర్ల రాజు, పల్లెర్ల సుధాకర్, కొత్త శ్రీనివాస్, సంకబుడ్డి శ్రీనివాస్, పాక నర్సింహ, నరముల వెంకటేష్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం


భువనగిరి

- పూజలు చేసిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు దేవాలయాలలో గ్రామాలలో అంగరంగ వైభవంగా సీతారామ కల్యాణ మహోత్సవం గురువారం వేద పండితుల మంత్రోత్సలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలను డప్పు వాయిద్యాలతో ఊరేగింపులు నిర్వహించారు. జిల్లాలోని యాదాద్రి, బసవలింగేశ్వర స్వామి, అక్కన్న మాదన్న దేవాలయం, సుంకీ శాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వేములకొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం, జిల్లా కేంద్రంలోని దేవాలయాలలో ప్రత్యేక విద్యుత్, మండప అలంకరణలతో నిర్వహించారు. ఈ సందర్భంగ పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటు ప్రసాదము అందజేశారు. బెల్లం తో తయారు చేసిన ప్రత్యేక పానకములు భక్తులకు అందజేశారు .

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి పట్టణంలో 17వ వార్డులో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో,1వ వార్డులో ,15 వార్డు అర్బన్ కాలనీలో జరుగుతున్న సీతారామ కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, రాజు, ఆ యా వార్డు పాల్గొన్నారు.


ఆలేరురూరల్

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో శ్రీరామనవమి కల్యాణ మహోత్సవంలో జనగాం దంపతులు పూజా కార్యక్రమంలో పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమంలో టీపీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ శంకరయ్య ,మాజీ పాల సెంటర్ చైర్మన్ దశరథ ,గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి ,గణేష్ ,బిక్షపతి, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిరూరల్

భువనగిరి రూరల్ : శ్రీరామ నవమి సందర్భంగా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో రామాలయం వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్వాపురం గ్రామంలో భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ మాకోలు సత్యం యాదవ్, వడ పర్తి గ్రామంలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, సింగల్ ఎండ మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, నాగిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ జాక్క రాఘవేందర్ రెడ్డి, నందనం గ్రామంలో సర్పంచ్ కడమంచి ప్రభాకర్, ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు, నమాత పెల్లి గ్రామంలో ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్,చందుపట్ల గ్రామంలో సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ కొండల్ రెడ్డి, మాజీ చైర్మన్ బాల్గురి మధుసూదన్ రెడ్డి, వీరవెల్లి గ్రామంలో సర్పంచ్ తంగళ్ళపల్లి కల్పనా శ్రీనివాసచారి, ఎంపీటీసీ కంచి లలితా మల్లయ్య చీమల కొండూరు గ్రామంలో సర్పంచ్ జీలుగు కవిత సతీష్ పవన్, కునూరు గ్రామంలో సర్పంచ్ ఆ%శీ%కర్ల మురళీకృష్ణ, ఎంపీటీసీ పాశం శివానంద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నుచ్చు నాగయ్య యాదవ్, కేసారం గ్రామంలో సర్పంచ్ పోతుల కృష్ణ యాదవ్, హనుమాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, తుక్కాపూర్ గ్రామంలో సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జనగం పాండు, మాజీ సర్పంచ్ పుట్ట అరుణ వీరేష్ యాదవ్, బొల్లెపల్లి గ్రామంలో సర్పంచ్ మద్ది బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గడ్డమీది చంద్రకళ వీరస్వామి గౌడ్ , గౌస్ నగర్ లో సర్పంచ్ ఈర్లా పుష్పమ్మ, సిరివెనీకుంట సర్పంచ్ పడాల అనిత వెంకటేష్, మండల వ్యాప్తంగా గ్రామ గ్రామంలో ఘనంగా సీతారాముల కల్యాణ మహెూత్సవాలు భక్తులు నిర్వహించారు. ఉదయం తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థల యువజన సంఘాలు భక్త భజన మండలి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నం శ్రీనివాస్, వెంట పకీరు కొండల్ రెడ్డి, చిగురుపల్లి సోమయ్య, మాజీ సర్పంచ్ పల్లెపాటి హరిబాబు, వల్లపు విజయ్, ఏలిటి రఘు,శ్రీపతి నరేష్,సమల చందు, గుద శ్రీశైలం,కావడి నవీన్, బండిరాల వెంకటేష్,ఎలక కిష్టయ్య, బండిరల మహేష్,శ్రీరాం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : మండల కేంద్రంలో గురువారం పట్టణంలోని రెడ్డిగూడెం వద్ద రామాలయంలో అర్చకులచే , శ్రీ సీతారాముల కళ్యాణం లో కట్యూరి లక్ష్మి నరేందర్ రెడ్డి, మల్ రెడ్డి సాంబిరెడ్డి దంపతులు, పోచమ్మ తల్లి దేవాలయం వద్ద, శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం పట్టణ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో


ఆలేరుటౌన్

అత్యంత వైభవంగా కళ్యాణం పై కూర్చున్న దంపతులు ఎలుగల స్వర్ణలత, కుమారస్వామి, గాడిపెల్లి కవితా కృష్ణమూర్తి, నమిలే కవితా నరసింహులు, ఎలగల స్వర్ణలత కుమారస్వామి, వారాల రజిత శ్రీధర్ దంపతులు కూర్చున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సాయి గూడెం వద్ద పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ మురహరి కళ్యాణంలో పాల్గొన్నారు. శివాలయంలో అర్చకులు వేదాటి సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో,

రంగనాయకుల వీధి ఆంజనేయస్వామి ఆలయం వద్ద, శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద,శ్రీ సంతోషిమాత ఆలయం వద్ద, బహదూర్ పేటలో అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు శ్రీ సీతారాముల కళ్యాణం భక్తుల సమక్షంలో నిర్వహించారు.పానకం, వడపప్పు నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంచారు.

ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి బోట్ల పరమేశ్వర్, బోట్ల విశ్వేశ్వర్, సబ్బన్ సుభాష్, బండ శ్రీనివాస్, పాశికంటి శ్రీనివాస్, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఆలేటి అజయ్,బోడపాట్ల రాజు, కే. హేలేందర్, తిరుపతి పాల్గొన్నారు. కనకదుర్గ మాత ఆలయంలో వాసవి పరపతి సంఘము ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామికళ్యాణము నిర్వహించడం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశ్యారు..ఈకార్యక్రమంలో వాసవి పరపతి సంఘము అధ్యక్షులు ఐడియా శ్రీను, ప్రధాన కార్యదర్శి సారాబ్ సంతోష్, అయిత వెంకటేష్, చోలేటి కనక భూషణం, బెలదే సంతోష్ ,పొద్దుటూరి మల్లికార్జున్, పద్మ కృష్ణ, వైశ్య సంఘము నాయకులు పసుపునురి వీరేశం, గార్లపాటి శ్రీనివాస్, చోలేటి నాగయ్య ,చోలేటి ప్రకాష్, గందె అంజయ్య ,గంప కృష్ణ,నాగబండి జగదీష్, బహదూర్ పేటలో కూల మంగమ్మ వెంకటేష్, అక్కిరెడ్డి భవాని కృష్ణ, కుండే సంపత్, కూల సిద్దులు,కుల నరసింహులు,
తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: మండల కేంద్రంలోని గడి కోట లో గల రాములోరి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా రాజవంశీయులు వజ్రెందర్ రావు సాధన దంపతులు, శ్రీలత భూపాల్ ఆధ్వర్యంలో గురువారం కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ


రాజాపేట

కార్యక్రమంలో రాజాపేట మాజీ సర్పంచ్ ఉట్కూరి భాగ్యలక్ష్మి, అశోక్ గౌడ్ , ఆడెపు శ్రీను దంపతులు స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కాకల ఉపేందర్, సట్టు తిరుమలేష్, జస్వంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వలిగొండ రూరల్: మండలంలోని వెంకటాపురం లో గల శ్రీ మత్స్యగిరి ఆలయంలోని రామమందిరంలో ,కంచనపల్లిలో, సంగెం, వర్కట్ పల్లి, దాసిరెడ్డి గూడెం లో,నాతాళ్లగూడెం, నరసాపురంలో, గోకారం(చింతపూవుబండ), వెల్వర్తిలోని ఆలయాలలో శ్రీ రామనవమి పురస్కరించుకొని కొలువైన శ్రీ సీతారామచెంద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల మధ్య వేదపండితులు కళ్యాణ తంతు ఘనంగా నిర్వహించారు.మండలంలోని వర్కట్ పల్లిలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామివారి కల్యాణానికి 1లక్షా 116 వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసారు. అనంతరం వివిధ గ్రామాలలో ఆలయాలవద్ద భక్తులకు దాతల


వలిగొండరూరల్

సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి,ఎంపిపి నూతి రమేష్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నరసింహ, సర్పంచ్ లు కీసరి రాంరెడ్డి, కొమురెల్లి సరిత సంజీవరెడ్డి, ఉలిపె మల్లేశం, మీసాల శేఖర్, కొత్త నరసింహ, ఎంపిటిసిలు, ఆలయ కమిటీ సభ్యులు, కార్య నిర్వాహణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలం మైలర్ గూడెం గ్రామంలో గురువారం శ్రీ రామ నవమి సందర్భంగా స్వామి వారి కళ్యాణంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.


బొమ్మలరామారం

బొమ్మలరామారం : శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పలు గ్రామాలలో హనుమాన్,రామాలయాలు ముస్తాబయ్యాయి. ఉదయాన్నే రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కొన్ని చోట్ల శోభ యాత్రలు నిర్వహించారు. శ్రీరాములవారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రామన్నపేట : సీతారాములోరి కల్యాణ మహోత్సవం మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజలు, భక్తులు భక్తిశ్రద్ధలతో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన చేశారు. మండల కేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయం, పెరమాండ్ల ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి జడ్పిటిసి ఉన్న లక్ష్మీ జగన్మోహన్, గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ బడుగు రమేష్ పాల్గొనగా, మండలంలోని నీర్నెముల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శివ రామాంజనేయ ఆలయంలో బేతోజు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో గ్రామ వాస్తవ్యులు బోడుప్పల్ 22వ వార్డు కార్పొరేటర్ దొంతరబోయిన మహేశ్వరి కృపా సాగర్ దంపతులు


రామన్నపేట

పట్టు వస్త్రాలు సమర్పించగా వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, సర్పంచ్ ముత్యాల సుజాతరవి, నిధాన్ పల్లి గ్రామంలో నిర్వహించిన కల్యాణంలో సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, బోగారం గ్రామంలో సర్పంచ్ అంతటి పద్మ రమేష్, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, జనం పల్లి గ్రామంలో సర్పంచ్ రేఖ యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బీర్ల ఐలయ్య ఆర్థిక సాయం

నవతెలంగాణ -మోటకొండూర్

మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన మల్లెల మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. గురువారం కుటుంబానికి బీర్ల అయిలయ్య ఫౌండేషన్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పశ్చిమట్ల మదర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి ఉప సర్పంచ్ మహేందర్ మాజీ ఉపసర్పంచ్ మధు ,వార్డు సభ్యులు పచ్చిమట్ల మధు గౌడ్, సతీష్ , గంధమల్ల నరసింహ , గంధమల్ల యాదగిరి వల్లాల భీమేష్ పచ్చిమట్ల నరసయ్య గారు మచ్చ గిరి గంధమల్ల వినోద్ పాల్గొన్నారు.



నేడు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రంలో నేడు నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల యువజన అధ్యక్షులు బీసకృష్ణంరాజు గౌడ్ కోరారు. గురువారం మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన యువజన విభాగం, విద్యార్థి విభాగం,సోషల్ విభాగం అనుబంధ సంఘాల, పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడారు. నేడు ఉదయం 10:00 గంటలకు జరిగే ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసికెళ్లాలని చెప్పడం జరిగింది. శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు.. ఈ కార్యక్రమంలోమండల వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ అమరేందర్ రెడ్డి, యువజన విభాగం మండల సెక్రెటరీ జనరల్ పన్నాల నవీన్ రెడ్డి, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు బోడ మహేష్, ఉపసర్పంచ్ మొగు లయ్య, జివిలిక పల్లి వెంకటేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు ఉమా శంకర్,గ్రామ యువజన విభాగం అధ్యక్షుడు ఆయిలి నరేష్ ,యువజన నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు .గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డేగల సిద్ధమ్మ రూ.30వేలు, పత్తి కనకమ్మ రూ.40వేలు ,రసమల్ల రామ నరసయ్య రూ.30వేలు, ఊదరి రమాదేవి రూ.20వేలు ,గుర్రాల రేణుక 7500 ,ఊదరి నర్సింలు 15,500, వాన రాశి ఎల్లమ్మ రూ.60వేలు ,ఊదరి నర్సింలు 22,500, మల్ల లక్ష్మి 17,500 చెక్కులను అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి ,ఉపసర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు భానుచందర్ ,వార్డు సభ్యులు జంగస్వామి, గుర్రాల బాలరాజు ,తోడేటి నరేందర్ ,విద్యా కమిటీ చైర్మన్ రాజబోయిన కొండలు ,మండల నాయకులు దూసరి గణేష్ ,శంకరయ్య ,రాజు, మల్లేష్ ,పాండు తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు మాతృవియోగం

- నివాళులు అర్పించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి తల్లి లక్ష్మీ బుధవారం సాయంత్రం కొంపెల్లిలోని ఆయన నివాస గృహంలో మృతి చెందారు. గురువారం రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్వగృహానికి చేరుకుని లక్ష్మీ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గతంలో మంత్రి జగదీష్ రెడ్డి వద్ద పీఎస్ గా విధులు నిర్వర్తించారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ -ఆలేరు టౌన్

మోటకొండూరు మండలంలో జరుగబోయే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మదర్‌డెయిరీ నార్మల్ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు 3వార్డు కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండీ ఫయాజ్, ఆలేటి అజయ్, అంబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -రామన్నపేట

కేంద్రంలో ఉన్న బిజేపి ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలు నిరసిస్తూ దేశ రాజదాని డిల్లీలో లక్షలాది మందితో నిర్వహించే మహా దర్నా పోస్టర్ ను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గొరిగె సోములు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికాలోకి వచ్చాక కార్మిక, రైతు, కూలీ బ్రతుకులు దుర్భరంగా మారాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతన లెబర్ కొడ్ అమలు చేస్తూ రైతు చట్టాలతో, ఉపాది హామి పథకానికి నిధుల తగ్గింపుతో ప్రభుత్వం దేశ ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను అదాని-అంబానీలకు తాకట్టుపెట్టి దేశ ప్రజా సంపదను దుర్వినియోగపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ సంస్థల ద్వారా ప్రతిపక్షాలపై ఈడీ, ఐటి దాడులు చెయిస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాస పాలు చేస్తున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎప్రిల్ 5న నిర్వహించే చలో డిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు వంగాల మారయ్య, నకిరెకంటి రాము, జుంపాల మహేష్, నకరికంటి రాము, బందెల భిక్షం, మహేష్, నూనె అంజయ్య గొరిగి మల్లేష్, నల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నతెలంగాణ -రాజాపేట



మండలంలోనిరఘునాథపురం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైనటువంటి చెక్కులను లబ్ధిదారులకు గురువారం స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ఆధ్వర్యంలో అందజేశారు. బబ్బురి చంద్రకళకు రూ. 60వేల ఎలగందుల సత్యనారాయణకు రూ.40వేల భీమ గాని లక్ష్మీకి 45వేల, కల్లూరు ఉపేందర్ రెడ్డికి రూ.60వేలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కృషి చేసిన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డికి ఎల్లవేళల రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,వెంకటేశం, కటకం స్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దూతగా ఎంపికైన వాగ్మీ సభ్యులు అన్నపూర్ణ

నవతెలంగాణ -ఆలేరు టౌన్:

దేశవ్యాప్తంగా స్వచ్ఛ దూతల ఎంపికలో భాగంగా ఆలేరు పట్టణానికి చెందిన వాగ్మీ సభ్యులు అన్నపూర్ణ ఆలేరు పట్టణం నుండి ప్రతినిధిగా ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి మొత్తం పదిమందిని స్వచ్ఛ దూతలుగా ఎంపిక చేశారు. పదిమందిలో ప్రాజెక్టుకు ప్రాతినిధ్యం లభించింది. ప్రతినిధిగా అన్నపూర్ణ ఢిల్లీలో జరిగే ర్యాలీకి వెళ్లారు. భారతదేశం లోని అన్ని రాష్ట్రాల నుంచి స్వచ్ఛ దూతలు వారి వారి ప్రత్యేకతలు తెలియజేస్తారు. వాగ్మీ సంస్థ యాదగిరిగుట్ట దేవస్థానంలోని వేస్టేజ్, ముడి పదార్థాల నుండి, అగరబత్తులు వాటికి సంబంధించిన ఉత్పత్తులు సంబంధించిన దృశ్య ప్రజెంటేషన్ అక్కడ ప్రదర్శించడం జరుగుతుంది. చెత్త నుండి సంపదను ఏ విధంగా సృష్టించ వచ్చునని ఢిల్లీలో సమావేశం నిర్వహిస్తున్నారు.

ముకుందాపురం లోఫంక్షన్ హాల్ ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ముకుందాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను గురువారం గ్రామ సర్పంచ్ పందిరి కళావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఖాళీగా ఉన్న పాత పాఠశాల ప్రదేశంలో తన స్వంత ఖర్చులతో 10 లక్షలు వెచ్చించి హాల్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. గ్రామం మధ్యలో ఖాళీగా ఉన్న ప్రదేశం నిరుపయోగంగా ఉండటంతో గ్రామ ప్రజలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తే ఉప యోగకరంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నూతన ఫంక్షన్ హాల్ నందు శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఉప సర్పంచ్ పనస నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బొళ్ళ వెంకట రెడ్డి, వార్డు మెంబర్లు నర్రా శ్రీనివాస్‌రెడ్డి, నర్రా శ్రీపాల్ రెడ్డి, తాళ్ళపాక సైదులు, శేఖర్ రెడ్డి, రాంపంగు సైదులు, గ్రామస్థులు పాల్గొ న్నారు.